TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 89 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.24.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# 3వ తేదీ తర్వాతే స్థానికంపై నిర్ణయం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికలపై నవంబర్ 3వ తేదీ హైకోర్టులో వాదనలు ఉన్నందున, అవి పూర్తయ్యాకే దానిపై తుది నిర్ణయం తీసుకోవాలని రాష్ట్రమంత్రివర్గం నిర్ణయించింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగింది. ఆ నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకరులకు తెలిపారు. ఈనెల 7వ తేదీ మళ్లీ మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. దానిలోనే స్థానిక సంస్థల ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకుంటామని వివరించారు. అలాగే శ్రీశైలం నుంచి ఫ్లోరైడ్ ప్రాంతమైన నల్గొండకు గ్రావిటీ ద్వారా టన్నెల నుంచి తాగు నీరు తెచ్చేందుకు 44 కి.మీ., ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్‌కు అప్పటి సీఎం వైఎస్ఆర్ శంకుస్థాపన చేశారని తెలిపారు. ఈ టన్నెల్ నిర్మాణం దాదాపు 32 కి.మీ., పూర్తయ్యిందనీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధి లేనందున కేవలం 2.5 కి.మీ., పనుల మాత్రమే పూర్తి చేసిందని చెప్పారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దురదృష్టవశాత్తు సొరంగ ప్రమాదం జరిగి, 11 మంది మరణించారని చెప్పారు. పలు సమీక్షల అనంతరం ఆ ప్రాజెక్ట్ పనులను అదే ఏజెన్సీ ద్వారా పూర్తిచేసి, 2026 చివరి నాటికి లేదా 2027 ప్రారంభంనాటికి అందుబాటులోకి తేవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించిందని వివరించారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి అదనపు ఆర్థికభారం పడబోదని స్పష్టంచేశారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను




ఎత్తివేసేందుకు తెలంగాణ పంచాయతీరాజ్, పురపాలక చట్టాల సవరణ చేసి, దీన్ని అమల్లోకి తేవాలని నిర్ణయించామన్నారు. ఎల్‌బీ నగర్, సనత్‌నగర్, వరంగల్, అల్వాల్ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. 1500 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గ ఆమోదం లభించింది. రామగుండం థర్మల్ స్టేషన్‌లో 62.5 మెగావాట్ల పాత ప్లాంట్ కూల్చివేతకు మంత్రివర్గం ఆమదోం తెలిపిందన్నారు. అలాగే వచ్చే పదేండ్లకు సరిపడేలా సోలార్, బ్యాటరీ, రివర్స్‌పంపింగ్ ప్రతిపాదనల్ని వచ్చే మంత్రివర్గ సమావేశం నాటికి ఇవ్వాలని అధికారుల్ని ఆదేశించామని తెలిపారు.

# రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా?



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో అసలు లా అండ్ ఆర్డర్ ఉందా? గోవులను కోసేవాళ్లకు ఏమైనా లైసెన్స్ ఇచ్చారా? గోవులను రక్షించే ప్రశాంత్‌సింగ్‌పై అభాండాలు మోపడమేంటి? అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు ప్రశ్నించారు. రాష్ట్రంలో గోవధ నిషేధ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్నది రేవంత్‌రెడ్డి సర్కార్ కాదనీ, రేవంతుద్దీన్ ప్రభుత్వమని విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లో డీజీపీ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. రాంచందర్‌రావుతో పాటు పలువురు నేతల్ని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్లకు తరలించారు. పలువురు నేతలను హౌస్ అరెస్టు చేశారు. అరెస్టు సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. డీజీపీకి వినతిపత్రం ఇస్తామని చెప్పినా పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ప్రశాంత్ పై హత్యాయత్నం చేసినవారిని కాపాడే ప్రయత్నం జరుగుతున్నదని ఆరోపించారు.

ప్రశాంత్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ..రాష్ట్రంలో గన్‌కల్చర్ పెరిగిపోతున్నదని విమర్శించారు. గన్‌పార్కు వద్ద ఆయన్ను అరెస్టు చేశారు. ఈ క్రమంలోనే మీడియాతో మాట్లాడుతూ.. మేడ్చల్, శామీర్ పేట్, కీసర, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిత్యం కొన్ని వందలాది ట్రక్కుల్లో గోవులను తరలిస్తున్నారనీ, ఈవిషయం తన దృష్టికి కూడా వచ్చిందని తెలిపారు. ఇది ఒక మాఫియాలా తయారైందని, కంట్రోల్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సూచించారు. గోవుల తరలింపును అడ్డుకున్న వారిని ట్రక్కులతో ఢకొట్టడం, కత్తులతో దాడి చేసి గన్‌లతో కాల్పులు జరపడం పోలీసుల వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. హిందూ ధర్మ రక్ష ఫౌండర్, బీజేపీ రాష్ట్ర నాయకులు చికోటి ప్రవీణ్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలకు భద్రత లేకుండా పోయిందన్నారు. పోలీసులంటే ప్రజలను రక్షించాలని, తామున్నామనే భరోసా ఇవ్వాలని కోరారు.

# ఆయుధాల కొనుగోలుకు కేంద్రం ఆమోదం



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: రూ.79,000 కోట్ల విలువైన మిలటరీ హార్డ్‌వేర్, ఆయుధాలను కొనుగోలు చేసే ప్రతిపాదనను కేంద్రం గురువారం ఆమోదించింది. సైన్యం యుద్ధ సామర్థ్యాన్ని బలోపేతం చేసే నాగ్ క్షిపణులు, యుద్ధనౌకలు, ఎలక్ట్రానిక్ నిఘా మరియు పర్యవేక్షణ వ్యవస్థలు ఉన్నాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన రక్షణ సముపార్జన మండలి (డిఏసి) సమావేశం ఈ ప్రతిపాదనను ఆమోదించింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత సేకరణకు సంబంధించి ఇది రెండవ ప్రధాన నిర్ణయం. ఆగస్ట్ 5న రూ.67,000 కోట్ల విలువైన సేకరణ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. సుమారు రూ.79,000 కోట్ల మొత్తం వ్యయం అయ్యే వివిధ ప్రతిపాదనలను డిఏసి ఆమోదించిందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

# జూబ్లీహిల్స్‌లో సత్తా చాటాలి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మాగంటి సునీత గోపీనాథ్‌కు భారీ మెజారిటీ వచ్చేలా ప్రయత్నం చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ప్రజలవద్దకు వెళ్లి వారితో మమేకమై కాంగ్రెస్ దుష్టపాలన పట్ల మరింత అవగాహన కల్పించాలని సూచించారు. నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీ పాలనతో ఇప్పటికే రాష్ట్రం గుల్ల గుల్ల అయ్యిందని వివరించారు. ఇక జూబ్లీహిల్స్‌లో తన అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఓ రౌడీషీటర్‌ను నిలబెట్టి హైదరాబాద్ ప్రజల విజ్ఞతకు కఠిన పరీక్ష పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. విజ్ఞులైన జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన రౌడీషీటర్ ఫ్యామిలీ నుంచి వచ్చిన అభ్యర్థిని చిత్తుగా ఓడించి, జూబ్లీహిల్స్ గౌరవాన్ని హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకుంటారనే విశ్వాసం వ్యక్తం చేశారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల నేపథ్యంలో, బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపు లక్ష్యంగా, పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన, ఎర్రవెల్లి నివాస ప్రాంగణంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పోటీలో ఉన్న అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ సహా, ఉప ఎన్నిక కోఆర్డినేటర్లుగా ఉన్న, వర్కింగ్ ప్రెసిడెంట్



కేటీఆర్ సహా పార్టీ సీనియర్ నేతలు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎమ్మెల్సీ మహమూద్‌అలీ, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, జి జగదీశ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, చామకూర మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. వీరితో పాటు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల, క్లస్టర్ల ఇంచార్జులు పాల్గొన్నారు. వారిలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ చైర్మెన్లు, పార్టీ సీనియర్ నేతలు, ముఖ్య నేతలు, స్థానిక కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, తదితర పార్టీ కీలక నేతలు పాల్గొన్నారు.

ఈ సమావేశం సందర్భంగా పార్టీ అభ్యర్థి గెలుపు దిశగా ఇప్పటికే ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఇప్పటిదాకా కొనసాగుతున్న ప్రచారం సంబంధిత అంశాల మీద అధినేతకు ఇన్‌చార్జీలు రిపోర్ట్ చేశారు. పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలు ఎత్తుగడలు, కార్యాచరణ కు సంబంధించి, అధినేత కేసీఆర్ సమావేశంలో సమీక్షించి దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో రాష్ట్రంలో దిగజారిన అభివద్ధి గురించి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో తలెత్తిన ప్రమాదకర పరిస్థితులను గురించి ఇంటింటికీ తిరిగి వివరించాలని పార్టీ నేతలకు వివరించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనాకాలంలో అమలు చేసిన అభివద్ధికార్యక్రమాలు, మానవీయ కోణంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎందుకు మాయమయ్యాయనే విషయాన్ని ప్రజలతో కలిసి చర్చించాలని అధినేత కేసీఆర్ సూచించారు.

# తెలంగాణ రైజింగ్ 2047కు సహకరించండి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హైదరాబాద్‌లో అమెరికాకు చెందిన ప్రధాన సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు సౌత్‌వెస్ట్ ప్రతినిధి బృందం ప్రకటించడం పట్ల సీఎం ఎ. రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో సౌత్‌వెస్ట్ ప్రతినిధి బృందం భేటీ అయ్యింది. సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ లారెన్ వుడ్స్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ టామ్ మెరిట్, లీగల్ కౌన్సెల్ హెడ్ జాసన్ షయింగ్, హెచ్ఈఎక్స్ అడ్వైజరీ గ్రూప్ నుంచి సార్థక్ బ్రహ్మ సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. తమ వ్యాపార వ్యూహ పరిణామానికి మద్దతుగా హైదరాబాద్‌లో గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించాలని ఎంచుకున్న సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ సీనియర్ నాయకత్వాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు.

హైదరాబాద్ వద్ధి కథను వివరిస్తూ, రాష్ట్ర "తెలంగాణ రైజింగ్ 2047" విజన్‌లో భాగంగా, 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక దార్శనికతను ఆయన ప్రస్తావించారు. ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్‌తోపాటు సీఎం ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్‌రెడ్డి ఇందులో పాల్గొన్నారు.

# తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్!




న్యూఢిల్లీ : అమృత్ తెలంగాణ: సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. ప్రస్తుత సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నవంబర్ 23న ఉద్యోగ విరమణ చేయనున్నారు. దీంతో తదుపరి ప్రధాన న్యాయమూర్తిని నియమించే ప్రక్రియను ప్రభుత్వం గురువారం ప్రారంభించిందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సీజేఐ జస్టిస్ గవాయ్ తదుపరి సీజేఐని పేర్కొనాలని కోరుతూ రాసిన లేఖను శుక్రవారం అందించనున్నట్లు తెలిసింది. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకం, బదిలీ, పదోన్నతులకు మార్గనిర్దేశం చేసే నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తే సీజేఐ నియామకాన్ని నిర్వహించడానికి అర్హత ఉంది. సంప్రదాయకంగా సీజేఐగా ఉన్నవారు 65 ఏండ్ల వయస్సు నిండినప్పుడు పదవీ విరమణ చేయడానికి ఒక నెల ముందు లేఖ పంపుతారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ప్రస్తుత సీజేఐ తరువాత అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్నారు. దీంతో ఆయనే సుప్రీంకోర్టు సీజేటఐ అయ్యే అవకాశం ఉంది. ఆయన నవంబర్ 24న తదుపరి సీజేఐగా నియామకమవుతారు. 2027 ఫిబ్రవరి 9 వరకు దాదాపు 15 నెలల పాటు ఆ పదవిలో ఉంటారు.

# పెన్షన్ వ్యవహారంపై వివరణ ఇవ్వండి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పెన్షన్ లెక్కింపు కోసం టెంపరరీ సర్వీస్‌ను లెక్కించాలని సుప్రీంకోర్టు ఆదేశాలను ఏమేరకు అమలు చేశారో వివరణ ఇవ్వాలని రాష్ట్రానికి హైకోర్టు ఆదేశించింది. తాత్కాలిక సర్వీసును పెన్షన్ లెక్కింపునకు గమనంలోకి తీసుకోలేదంటూ గవర్నమెంట్ హోమియో మెడికల్ కాలేజీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ హేమావతి వేసిన పిటిషన్లను చీఫ్ జస్టిస్ ఏకే సింగ్ ఆధ్వర్యంలోని బెంచ్ విచారించింది. 2022లో సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేయాలని పిటిషన్లు దాఖలు చేసే పరిస్థితులను ప్రభుత్వం ఎందుకు చేస్తోందని ప్రశ్నించింది. ప్రభుత్వ వివరణ నిమిత్తం విచారణను వచ్చే నెల 21కి వాయిదా వేసింది.

విచారణకు హాజరవ్వండి

అక్రమ నిర్మాణాల వల్ల సమస్యలు తీవ్రమవుతాయని హైకోర్టు అభిప్రాయపడింది. తాగునీరు, మురుగునీరు, రోడ్లు వంటివి కల్పన జఠిలం అవుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఘట్‌కేసరి మండలం పార్వతపురంలో సర్వే నెం.17లోని 175 చదరపు గజాల్లో అనుమతులు పొందిన దానికంటే రెండంతస్తులు అదనంగా కడుతున్నారనే పిటిషన్‌ను జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి విచారించారు. పిటిషనర్, నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణం చేసే ప్రతివాది ఇద్దరు అన్నదమ్ములు తదుపరి విచారణకు స్వయంగా హాజరుకావాలని ఆదేశించారు.

లోకాయుక్త ఆర్డర్‌పై స్టే

మహబూబాబాద్‌లోని అనంతారం గ్రామంలోని 1.07 ఎకరాల భూమిని సేవాలాల్ మందిరానికి లీజుకు లేదా మార్కెట్ ధరకు ఇచ్చే అంశాన్ని పరిశీలన చేయాలని లోకాయుక్త ఇచ్చిన ఆర్డర్‌ను హైకోర్టు స్టే చేసింది.

# గ్రాండ్‌పేరెంట్స్ పాదపూజ విలువల పండుగగా మారిన ఆరోగ్య పాఠశాల' జిల్లా కలెక్టర్ రాజార్షి షా.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి వయోవృద్ధులు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, పిల్లలు వారి పట్ల ప్రేమ, గౌరవం పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. గురువారం ఇచ్చోడ మండలం బోరిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమంలో భాగంగా హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ, వయోవృద్ధుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన "గ్రాండ్‌పేరెంట్స్ డే" పాదపూజ కార్యక్రమం కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి అమ్మమ్మ, తాతయ్యలకు పాదపూజ చేశారు. పూలు సమర్పించి, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థుల యోగా ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "గ్రాండ్‌పేరెంట్స్ మన కుటుంబాల మూలస్థంభాలని, వారు సృష్టించిన విలువలే నేటి తరానికి మార్గదర్శనం అన్నారు. వయస్సు పెరిగినా వారి అనుభవం, ఆలోచనలు ఎప్పటికీ సమాజానికి దారి చూపిస్తాయని, యువతరం పెద్దల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. తరతరాల మధ్య బంధాన్ని బలోపేతం చేసే కార్యక్రమాలు సమాజంలో విలువల పరిరక్షణకు దోహదం చేస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. వయోవృద్ధులు అనుభవజ్ఞులు, వారి సూచనలు, సలహాలు యువతకు మార్గదర్శకమని చెప్పారు. విద్యార్థులు పెద్దలను గౌరవించి, వారి జీవిత అనుభవాలను పాఠాలుగా తీసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్, వయోవృద్ధులను, అధికారులను శాలువాలతో సన్మానించారు. అనంతరం విద్యార్థులు, అధికారులు, వృద్ధులతో కలిసి కలెక్టర్ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అంతకుముందు పాఠశాలలో వయోవృద్ధుల సంక్షేమం, సేవలు, సమస్యల పరిష్కారం పై హెల్ప్ ఏజ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. వృద్ధుల కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వృద్ధుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా సమాజం వ్యవహరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి మిల్కా, వయోవృద్ధుల సమాఖ్య అధ్యక్షులు దేవిదాస్ దేశ్ పాండే, ఉపాధ్యక్షులు ఎం గంగాధర్, సెక్రెటరీ రాం కులకర్ణి, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఇచ్చోడ మండలంలోని బోరిగామ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, అధికారులతో మాట్లాడిన కలెక్టర్, ప్రతి లబ్ధిదారికి కేటాయించిన ఇళ్లను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ పడకూడదని, నిర్దేశిత గడువులోగా ఇళు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. లబ్ధిదారులు కూడా ఇళ్ల నిర్మాణంలో చురుకుగా పాల్గొని, అందించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో ప్రస్తుతం కొనసాగుతున్న పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ స్థితిని అధికారులతో సమీక్షించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో సత్యానంద్, ఇంజనీరింగ్ అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఈవీఎంపరిశీలిస్తున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్


# ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాలు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో ప్రతి పాఠశాల సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పదో తరగతి ఫలితాల మెరుగుదలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ టి డి ఏ పి ఓ, జిల్లా ఇంచార్జి విద్యాశాఖ అధికారి ఖుష్బూ గుప్తాతో కలిసి కలెక్టర్ విద్యార్థుల హాజరు, ఫలితాల మెరుగుదల, బోధన నాణ్యత, శాతం పెంపు చర్యలపై విస్తృతంగా చర్చించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో సమగ్రమైన ప్రణాళికను రూపొందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గత ఏడాది SSC ఫలితాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి మరింత శాతం పెంచే దిశగా ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల్లో ఉత్సాహం నింపేలా ప్రతి పాఠశాలలో మోటివేషన్ సెషన్లు, కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే, ప్రతి పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ ఈ వారంలో తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ క్లాసులు ఏర్పాటు చేయాలని, నవంబర్ 1వ తేదీ నుంచి SSC విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభించి జనవరి 10 నాటికి సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రాండ్ టెస్ట్ -1, గ్రాండ్ టెస్ట్ -2 నిర్వహించి విద్యార్థుల సమర్థ్యాలను అంచనా వేయాలని సూచించారు. ఇంగ్లీష్, తెలుగు మాధ్యమ పాఠశాలల్లో బోధన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ముఖ్యంగా ITDA పరిధిలోని పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు వంద శాతం నమోదయ్యేలా ఉపాధ్యాయులు, MEOలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అనంతరం వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు స్పోర్ట్స్ కిట్లను జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు అధికారి పంపిణీ చేశారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు గజానాన్, సుజాత్ ఖాన్, జగన్, ఎం ఈ ఓ లు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వివిధ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్నపనులన్నీ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో వివిధ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న పనులన్నీ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లాలో నిర్మాణంలో ఉన్న పనుల పురోగతిపై వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ మండలాల్లో నిర్మాణంలో ఉన్న పనులను గురించి వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. చేపట్టిన పనులు, పనుల పురోగతి, పూర్తి చేయడానికి ఉన్న గడువు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న పనులను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు అంతా పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. పనులన్నీ నిర్ణిత గడువులోగా, నాణ్యవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఓ జీవరత్నం, వివిధ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారులు సందీప్, వేణుగోపాల్ సునీల్ కుమార్, గంగాధర్ గౌడ్, పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు వరి ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద నిర్వాహకుల సమాచారం, టెంట్, త్రాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. రైతులకు వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి టోల్ ఫ్రీ నంబరు 9182958858 ను ప్రదర్శించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని వివరించారు. సరిపడినంతమంది సిబ్బంది, కూలీలు, సరిపడినన్ని లారీలను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఎటువంటి ఇబ్బందులు కలిగినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సరిపడినన్ని తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, టార్పలిన్ లు, గన్ని సంచులు, ఉంచుకోవాలన్నారు. అధికారులు నిరంతరం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని వివరించారు. అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేస్తూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతుందో లేదో చూడాలని అన్నారు. రోజువారీగా వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను రోజువారీగా నివేదికలను తమకు అందజేయాలని తెలిపారు. సన్న, దొడ్డు రకం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు నిర్ణిత గడువులోగా డబ్బులు జమ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, మేనేజరు సుధాకర్, డిఆర్డివో విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

## కోరుట్ల కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జీ: జువ్వాడి నర్సింగరావు





మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 23 నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు గురువారం మెట్పల్లిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కోరుట్ల నియోజకవర్గంలోని 139 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అందజేసారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని 4 మండలాలు, మెట్టుపల్లి పట్టణానికి చెందిన 139 మందికి రూ. 46 లక్షల 90 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.

జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 23 పట్టణంలోని అంగడి బజార్ వద్ద అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సతీష్ (34) అనే వ్యక్తి మృతి చెందాడు. మిట్టపల్లి సాయి తన టాటా జెస్ట్ కారును వేగంగా రివర్స్ తీస్తుండగా, సతీష్‌ను ఢీకొట్టడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుడు మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న జగిత్యాల టౌన్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



మృతుడు సతీష్

# భజరంగ్ దల్ కార్యకర్తలపై కాల్పులు.

**ఖండించిన బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ రఘు**



మెట్ పల్లి, అమృత్ తెలంగాణ అక్టోబర్ 23 :హైదరాబాద్ శివారు పోచారం పరిధిలో గోవులను చట్టానికి విరుద్ధంగా తరలిస్తున్న ఇబ్రహీం అనే వ్యక్తిని అడ్డుకున్న భజరంగ్ దల్ కార్యకర్తలు సోనూ సింగ్ ,ప్రశాంత్ సింగ్ పై ఏంఐఏం గుండాలు కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, గోవులను కాపుడుతున్న భజరంగ్ దల్ కార్యకర్తలపై కాల్పులు జరపడం ఇది దుర్మార్గమైన చర్య అని హిందువులపై కాల్పులు జరిపిన ఏంఐఏం గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ రఘు అన్నారు.

# రాంపూర్ గ్రామంలో కంది శ్రీనివాస రెడ్డి పర్యటన : అభివృద్ధి పనులకు భూమి పూజ





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రాంపూర్ గ్రామంలో దాదాపు 20 లక్షల ఎస్డీఎఫ్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి గారు అన్నారు. గురువారం భోరజ్ మండలం రాంపూర్ గ్రామంలో ఆయన పర్యటించారు.స్థానిక కాంగ్రెస్ శ్రేణులు గ్రామస్తులు ఆయనకు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ సనులకు ఆయన శ్రేణులు, గ్రామస్తులతో కలిసి భూమిపూజ చేసారు. అనంతరం గ్రామంలోని బ్రిడ్జిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భోరాజ్ జైనథ్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా ఉండాలి..

తంగళ్ళపల్లి :విద్యార్థులు దూరాలవాట్లకు దూరంగా ఉండాలని కురుమ సంఘం మండల అధ్యక్షులు ఎగుర్ల కర్ణాకర్ అన్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పూర్వ విద్యార్థులు గుర్తింపు కార్డులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టి బాగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుకుంటేనే ఉన్నతమైన శిఖరాలను చేరుకుంటారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. విద్యార్థులు డ్రగ్స్, మద్యం, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా మంచి లక్షణాలను అలవర్చుకోవాలన్నారు.

# బాధలో ఓదార్పు... పలు కుటుంబాలకు కంది శ్రీనివాస రెడ్డి పరామర్శ





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బాధలో దుఖంలో ఉన్న కుటుంబాలకు ధైర్యం చెబుతూ అండగా నిలబడతారు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి గారు.ఆప్తులను కుటుంబ సభ్యులను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న కుటుంబాలకు , అనారోగ్యంతో బాధపడుతున్న వారి చెంతకు వెళ్లి పరామర్శించి నేనున్నానంటూ కొండంత భరోసా కల్పిస్తారు. గురువారం జైనథ్ మండలం దీపాయి గూడ లో బండారి హన్మండ్లు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ లో రిటైర్డ్ మున్సిపల్ ఉద్యోగి మంథని నర్సింగ్ గుండె పోటుతో మరణించడంతో అతని కుటుంబాన్ని , ఖానాపూర్ లోనే ఇటీవలే గుండె పోటు తో మృతి చెందిన ఐటీడీఏ ఉద్యోగి మోకాన పల్లి జయ్ పాల్,అనారోగ్యంతో మృతి చెందిన 26వ వార్డు బర్కోట కాలనీ కి చెందిన ముస్త్రీజహా,అనారోగ్యం తోనే మృతి చెందిన పిట్టల్ వాడ కు చెందిన మాజీయంపీటీసి చాకంటి లక్ష్మీబాయిలమృతి పట్ల తీవ్ర సానుభూతి వ్యక్తపరుస్తూ వారి కుటుంబ సభ్యులను కంది శ్రీనివాస రెడ్డి పరామర్శించారు.

# అధైర్యపడొద్దు ఆర్థికంగా ఆదుకుంటాం

**సంజు విజువల్స్ యజమాని కి అండగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**





ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

అమృత్ తెలంగాణ ఖానాపూర్ నియోజకవర్గ న్యూస్ ఉట్నూర్ మండలం శ్యాంపూర్ లో నిన్న అర్ధరాతి సంజు విజువల్స్ స్టూడియో అగ్నిప్రమాదానికి గురైంది , విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గారు సంఘటన స్థలాన్ని పరిశీలించారు ఎదురుగా ఉన్న సీసీ ఫుటేజ్ చెక్ చేయగా ఎవరో తెలియని దుండగుడు స్టూడియో కి నిప్పంటించారని తెలుసుకున్న వెడ్మ బొజ్జు పటేల్ ల్వెంటనే అధికారులతో చెరవనిలో మాట్లాడుతూ దుండగుడినీ గుర్తించి , శిక్షించాలని ఆదేశించారు . యజమాని సంజు కి ధైర్యం చెప్పారు , ఆర్థికంగా ఆదుకుంటానని ధైర్యంగా ఉండాలని అన్నారు.

# దండారి,గుస్సాడి ఉత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క





సమావేశంలో మాట్లాడుతున్న ఆత్రం సుగుణక్క

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ జైనూర్: కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా, జైనూర్ మండలం పవర్ గూడ గ్రామంలో నిర్వహించిన దండారి,గుస్సాడి ఉత్సవాల్లో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ..మన ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. పూర్వీకుల పంటలు, ఆచారాలను కొనసాగిస్తూ సమాజాన్ని అభివృద్ధి దిశగా నడిపించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా గుస్సాడి నృత్యాలతో ఆదివాసీ కళాకారులు సాంప్రదాయ వైభవాన్ని ప్రదర్శించగా, సుగుణక్క వారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ తొడసం గంగారాం,అనక రాంజీ, దేవరీ అనక హన్మంత్ రావ్,మహాజన్ గేడం మారు,తొడసం రాజేందర్, మాడవి వాగు,మెస్రం కృష్ణ,కాంగ్రెస్ కార్యకర్తలు అజ్జు లాల,అబుజర్,అహ్మద్ ఖాన్, షేక్ అజ్జు, సోహెల్, బాలు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం.

**ఉత్సాహంగా పాల్గొని వీక్షించిన 23 పాఠశాలల విద్యార్థులు.**
**పోలీసు ఆయుధాలు, పోలీసు విధులు, బాంబు స్క్వాడ్, డాగ్స్ స్క్వాడ్ ల పని తీరుపై అవగాహన.**
**పాల్గొని వీక్షించిన 600 మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు.**
**పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీస్ స్టేషన్ విధులపై, పోలీస్ స్టేషన్ పనితీరుపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం.**
**స్వయంగా విద్యార్థులకు ఆయుధాలు, వేలిముద్రలు మరియు జాగిలాల పనితీరుపై వివరణ**
**అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలి.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాహిత కార్యక్రమాలలో భాగంగా ఈరోజు పాఠశాల కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ వినియోగించే ఆయుధాలు పోలీసులు అత్యవసర సమయంలో ఉపయోగించే పనిముట్లపై ప్రత్యేకంగా స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు8 23 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గొని పోలీసు చేసే విధులపై, పోలీసుల వినియోగించే ఆయుధాలపై, పోలీసులు బాంబులను కనుగొని పనిముట్లపై, యంత్రాలపై అదేవిధంగా దొంగలను పట్టుకునేందుకు అనువుగా ఉండే వేలిముద్రలను కనుగొనే విధానాలపై, మాదకద్రవ్యాలను, బాంబులను, పేలుడు పదార్థాలను కనుగొనే జాగిలాల పనితీరును విద్యార్థులకు సవివరంగా వివరించడం జరిగింది. జిల్లా ఎస్పీ స్వయంగా విద్యార్థులకు ఆయుధాల పనితీరు, వేలిముద్రంలో కనుక్కునే విధానం, పోలీసు వ్యవస్థలో జాగిలాల పనితీరు పై విద్యార్థినులకు వివరించారు. పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ, వారు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, వారం రోజులు పాటుగా చేసే ఈ ప్రజాహిత కార్యక్రమాలలో ప్రజలు విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లా ప్రశాంత వాతావరణంలో కొనసాగడానికి ఒకప్పటి పోలీసు అమరవీరులు చేసిన ప్రాణ త్యాగాల ఫలితమేనని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు పోలీస్ స్టేషన్ విధులపై పూర్తి అవగాహనను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఆయుధాలను వివరించే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆయుధాలు తయారీ కేంద్రాలు, తయారీ సంవత్సరం, తయారు చేసే సంస్థ, తయారు చేసిన దేశాల పేర్లు వివరాలను వెల్లడించారు. అదేవిధంగా బాంబు స్క్వాడ్ బృందం వారు విఐపి ల సందర్శన సమయంలో రోడ్డుకు ఇరువైపులా ప్రయాణించే దారులు కల్వర్టులు హెలికాప్టర్ నిలుపు ప్రదేశాలు బాంబులు తనిఖీ చేయడం వినియోగించే పరికరాలు డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్ నాన్ లీనియర్ జంక్షన్ డిటెక్టర్ హ్యాండ్ మెటల్ డిటెక్టర్ డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ లాంటివి విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, పటన సీఐలు బి సునీల్, కె నాగరాజు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు టి మురళి, ఎన్ చంద్రశేఖర్, రిజర్వ్ సిబ్బంది, ఫింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల సందర్శించిన.మాజీ మంత్రి:తాటిపర్తి జీవన్ రెడ్డి,

**18 క్వింటాళ్ల పరిమితి పెంచాలంటు వ్యవసాయ మంత్రికి లేఖ.**



T. Jeevan Reddy
Ex. Minister

H.No. 7-6-258, Ashok Nagar
JAGTIAL - 505 327
Dist. Jagtial (T.G.)
Cell : 94400 71330

తేది: 23.10.2025

To
Sri.Thummala Nageshwar Rao Garu
Hon'ble Minister for Agriculture
Government of Telangana State
HYDERABAD

విషయం: రాష్ట్రంలో MARK FED ద్వారా మద్దతు ధర కల్పనలో భాగంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఎకరాకు కేవలం 18 Quital's మాత్రమే సేకరించే నిబంధనలు సడలింపు చేస్తూ 30Quital's వరకు అనుమతించేవిధంగా.

ఆర్యా,

రాష్ట్రంలో వరి ధాన్యం సాగు తదుపరి, అత్యంత ఎక్కువగా సాగు చేయబడే పంటలలో, ప్రధానంగా ప్రత్తి, మొక్కజొన్న మరియు Soya Bean అని చెప్పకతప్పదు.

ప్రస్తుతము ఉన్న నిబంధనలు, విధానాలకు అనుగుణంగా, కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పనలో భాగంగా వరిధాన్యం మరియు ప్రత్తి మాత్రమే సేకరింపచేస్తుండగా, మొక్కజొన్న మరియు Soya Bean రైతులు ఇబ్బందులు పడకుండ, వారికి అండగా నిలిచేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం MARKFED ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటంపట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను.

వాస్తవంగా, వరి ధాన్యంతోపాటు, మొక్కజొన్న, Soya Bean తోపాటు, పప్పు దినుసులు, నూనె గింజలు ఇతర ప్రధాన పంటల సేకరణ పట్ల కూడా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వానికి తోడు నిలవటం, వారి బాధ్యత అని చెప్పకతప్పదు. గతంలో ఇదే పరిస్థితులలో Open Market లో మద్దతు ధర పొందలేని పరిస్థితులలో అప్పటి U.P.A. ప్రభుత్వం, MARK FED ద్వారా మొక్కజొన్న, Soya Bean మరియు పసుపు పంటల సేకరణలో రాష్ట్ర ప్రభుత్వానికి తోడు నిలిచిన ఉదంతాలు మనకు తెలిసిందే.

ప్రస్తుతము, మొక్కజొన్న సేకరణలో కేంద్ర ప్రభుత్వం MARK FED ద్వారా సేకరించే మొక్కజొన్న, ఎకరానికి, కేవలం 18 Quital's వరకు మాత్రమే సేకరణకు పరిమితి చేయటంతో రైతాంగం ఆందోళనకు గురి అవుతున్నారని చెప్పకతప్పదు.

రాష్ట్రంలో రాబోయే వేసవి RABI పంటలో వరిసాగుకు ప్రత్యామ్నయంగా,అధిక మొత్తంలో మొక్కజొన్న సాగు చేసే అవకాశమున్నందున రాబోయే వేసవి పంట కాలంలో రైతాంగా మొక్కజొన్న మద్దతు ధర పొందటంలో సమస్యలు ఉత్పన్నం కూడా, ఏ పరిస్థితులలో కూడా, కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాలు అనే భావనతో మొక్కజొన్న దిగుమతి విదేశాల నుండి అనుమతించినచో, అది కేవలం Telangana రాష్ట్రానికే పరిమితి కాకుండ, జాతీయ స్థాయిలో రైతాంగంపై తీవ్రమైన ప్రతికూల భావం పడే అవకాశం ఉంటుందని చెప్పకతప్పదు. కావున, రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వ్యవసాయశాఖమాత్యులు, వారికి ఉన్న అనుభవంతో, కేంద్ర ప్రభుత్వానికి, విదేశాల నుండి మొక్కజొన్న దిగుబడి అనుమతించకుండ, అటువంటి ఆలోచన ఏమైన ఉన్న ఉపసంహరింపచేసుకొనే సూచన చేయగలరు.

ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని, MARKFED ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పట్ల హర్షం వ్యక్త చేస్తూ, కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలులో NAFED ద్వారా MARK FEDకు తోడు నిలిచేవిధంగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం MARKFED ద్వారా ప్రస్తుతము మొక్కజొన్న సేకరణలో ఉన్న ఎకరానికి కేవలం 18Quital'sనిబంధనలను సడలిస్తు, ప్రస్తుతము మొక్కజొన్న, ప్రతి ఎకరాకు on an average 30 Quitals వరకు దిగుబడి వచ్చే పరిస్థితులలో, ప్రతి ఎకరాకు ప్రస్తుతము ఉన్న 18 Quital's వరకు ఉన్న నిబంధనను ఎకరాకు 30 Quital's వరకు అనుమతింప చేసేవిధంగా చర్యలు తీసుకోగలరని మనవి.

మొక్కజొన్నతోపాటు, ఉత్తర తెలంగాణ జిల్లాలలో ప్రధానంగా Adilabad లాంటి జిల్లాలలో Soya Bean కూడా ప్రధాన పంట కావున, తక్షణమే MARK FED ద్వారా Soya Bean సేకరణకు కూడా చర్యలు తీసుకొనగలరని మనవి.

ధన్యవాదములతో..

ఇట్లు

(టి.జీవన్ రెడ్డి)
మాజీ మంత్రివర్యులు

దీని ప్రతులు:
1) The Principal Secretary, Agriculture Government of Telagana State, Hyderabad
2) The Commissioner, Agriculture Government of Telangana State,Hyderabad
3) The Managing Director, MARKFED, Government of Telangana State,Hyderabad
4) The District Collector, JAGTIAL



జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 23 జగిత్యాల లోని మొక్క జొన్న కేంద్రాలను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సందర్శించారు,ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మొక్క జొన్న తేమశాతాన్ని జీవన్ రెడ్డి తేమశాతం యంత్రంతో పరిశీలించారు.ఎకరానికి 18 క్వింటాళ్ల వరకు మాత్రమే మొక్కజొన్న మాత్రమే కొనుగోలు చేస్తున్నారనీ జీవన్ రెడ్డికి దృష్టికి,తీసుకెళ్లారు. తేమ శాతం వచ్చిన మొక్కజొన్న తక్షణమే కొనుగోలు చేయాలని సూచించారు.రైతులకు మద్దతు ధర లభించాలంటే కొనుగోలు కేంద్రాలు ఉంటేనే సాధ్యం అవుతుంది.రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయడం పై హర్షం వ్యక్తం చేస్తున్నాం.గతంలో కేంద్రం నా ఫెడ్ ద్వారా కొనుగోలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి నా ఫెడ్ మద్దతుగా ఉంటే అపరిమితంగా కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది.దళారులనునిలువరించేందుకు ప్రభుత్వం మొక్కజొన్న విక్రయించే రైతు లు ఆన్లైన్ లో స్లాట్ బుక్ చేసిన తర్వాత మార్కెట్ కు తీసుకువచేలా చర్యలు చేపట్టడం హర్షణీయం.మొక్కజొన్న కొనుగోలు పై విధించిన 18 క్వింటాళ్ల కొనుగోలు పరిమితిని సడలించి, 30 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు లేఖ రాశామన్నారు. వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి, నా ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేలా కృషి చేయాలన్నారు.ఉత్తర తెలంగాణ జిల్లాలలో మొక్కజొన్న పై అవగాహన పెరిగి, కొయ్య మొక్క సాగు చేస్తుండడం తో పెట్టుబడి వ్యయం తగ్గడంతో పాటు, దిగుబడి పెరుగుతుంది.ఈమొక్కజొన్న ఎకరానికి 30 నుండి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంటే 18 క్వింటాళ్ల కొనుగోలు పరిమితి తో రైతులు దళారీల బారిన పడి నష్టపోయే అవకాశం ఉంది. మొక్కజొన్న కొనుగోలు పై 18 క్వింటాళ్ల పరిమితి నిబంధన సడలించాలని అన్నారు. రైతులు సేంద్రీయ ఎరువుల వినియోగం పెంచాలని సూచిస్తున్న కేంద్ర ప్రభుత్వం రసాయనిక ఎరువులకు కల్పిస్తున్న రాయితీని సేంద్రీయ ఎరువులకు కల్పిస్తే రైతులు సేంద్రీయ ఎరువులు వైపు మళ్లె అవకాశం ఉంటుందని అన్నారు.రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. అమెరికాతో ఒప్పందంలో భాగంగా మొక్క జొన్న దిగుమతి చేసుకునేందుకు సుముఖంగా ఉన్నట్లు పత్రికల్లో చూశానని, విదేశాల నుండి మొక్క జొన్న దిగుమతి చేసుకుంటే, స్థానికంగా మొక్క జొన్న డిమాండ్ పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మొక్కజొన్న కొనుగోలు ఎకరానికి 18 క్వింటాళ్ల కొనుగోలు సడలించాలని కోరుతూ రాసిన లేఖను మార్కెట్ కార్యదర్శికి అందజేశారు.

# మల్లాపూర్ లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన జువ్వాడి నరసింగరావు



మల్లాపూర్ అమృత్ తెలంగాణ అక్టోబర్ 23 మండల కేంద్రమైన మల్లాపూర్ లో కాంగ్రెస్ కోరుట్ల నియోజక వర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు మొగిలిపేట గ్రామానికి చెందిన లబ్ధి దారులైన పెద్దిరెడ్డి రాజం ,మహేష్ ,గాజుల గంగన్న కు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు .అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లో మార్కెట్లలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమౌతున్నాయని ,ఎవరో చెప్పిన మాటలు నమ్మి రైతులు అత్యాశకు పోయి దళారుల చేతికి చిక్కి మోసపోవద్దని ,రైతు పండించిన ప్రతి ధాన్యం గింజ మద్దతు ధర కల్పించి ప్రభుత్వం కొంటుందని ,అలాగే కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు అందు బాటులో ఉండి వారికి ప్రభుత్వ పరమైన అవసరాలు తీరుస్తారని,తీర్చాలని మాట్లాడారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏలేటి జలపతి రెడ్డి ,గోల్కొండ రమేష్, వర్ధ సురేష్, మాసుల బుచ్చిరెడ్డి ,తొగరి గంగాధర్ మరియు మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అధ్వానంగా రోడ్లు

రాయపోల్ :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిన దుబ్బాక నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్లను కూడా మరమ్మతు చేపట్టలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు తప్ప, కాంగ్రెస్ పార్టీ హయాంలో గ్రామాలలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు .రాయపోల్ మండలంలో రోడ్లు చాలా అద్వానంగా గుంతల మయమై ఉన్నాయని మంత్రులకు, ముఖ్యమంత్రికి ఎన్నోసార్లు రోడ్లు మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయాలని మొరపెట్టుకున్న నిధులు మంజూరు చేయడం లేదన్నారు.అహ్మద్ నగర్ నుంచి నాచారం వరకు రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతిని గుంతల మాయమైందన్నారు. ఈ రోడ్డు గుండా ప్రయాణించిన వాహనదారులు ఎన్నో ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలను సైతం కోల్పోయారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ముద్దు నిద్రలోనే ఉంది. ముఖ్యంగా దుబ్బాక నియోజకవర్గంలో రోడ్ల సమస్యలపై అసెంబ్లీలో పలుమార్లు ప్రస్తావించినా కానీ సంబంధిత రవాణా శాఖ మంత్రి కానీ ప్రభుత్వం గానీ స్పందించడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణాలకు, మరమ్మతులకు నిధులు మంజూరు చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత వాటిని రద్దు చేసిందన్నారు. నియోజకవర్గంలో మంజూరైన రోడ్ల మరమ్మతులకు వెంటనే నిధులు విడుదల చేసి పనులు చేపట్టకపోతే నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదాల బాధిత కుటుంబాలు, ప్రజలతోటి పెద్ద ఎత్తున సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.



అంతకుముందు అహ్మద్ నగర్ నుంచి నాచారం వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి, బిజెపి నాయకులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, తాజా మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, సీనియర్ నాయకులు రణం శ్రీనివాస్‌గౌడ్,మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు మున్నా, మాజీ సర్పంచులు ప్రవీణ్, యాదవ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, నాయకులు ఇప్ప దయాకర్, కుమార్, పిఏసిఎస్ కార్యదర్శి మల్లేశం, ఏఈఓ స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ చేయూత




పాలకుర్తి :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ పాఠశాలలకు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ చేయూతను అందిస్తుందని మల్లంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె అనిత తెలిపారు. గురువారం మండలంలోని మల్లంపల్లి ఉన్నత పాఠశాలకు మహాత్మ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మూడువేల విలువచేసే కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అనిత మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న కంప్యూటర్ల కు కుర్చీలు అవసరం ఉన్నాయని మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. స్పందించిన గంటా రవీందర్ పాఠశాలకు కుర్చీలను బహుకరించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని చదివే విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించేందుకు మహాత్మ హెల్పింగ్ హ్యాండ్ ఎంతో కృషి చేస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందనే నమ్మకాన్ని మహాత్మ హెల్పింగ్ హాండ్స్ ప్రజలకు కల్పిస్తుందని తెలిపారు. దాతల

స్ఫూర్తితో విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనను అందిస్తూ పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించేందుకు కృషి చేస్తామని అన్నారు. పాఠశాలకు కుర్చీలను బహుకరించిన గంట రవీందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్,వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ ,కవిత ,ఓంకార చారి, రవికిరణ్, లత, గ్రామస్తులు గిరగాని సుధాకర్, మార్త శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల క్రీడాకారులు రాష్ట్ర స్థాయి సాధించాలి

పరకాల :అమృత్ తెలంగాణ: స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా 2025 లో భాగంగా 14 నుండి 17 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి కబడ్డీ కోఖో క్రీడలకు ఎంపిక అయిన క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యంపీడీఓ ఆంజనేయులు మాట్లాడుతూ నేటి కాలమాన పరిస్థితులలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు ఇతర రంగాలలో కూడా రాణించాలని రాష్ట్ర దేశ స్థాయిలో ఉత్తమ క్రీడాకారులకు ఉద్యోగాలలో కూడా రిజర్వేషన్లు ఉంటాయని కాబట్టి పరకాల మండలానికి ఎక్కువ సంఖ్యలో అవార్డులు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ పెడరేషన్ పరకాల మండల కార్యదర్శి సంది కరిత ఆర్గనైజింగ్ కార్యదర్శి బి సాంబయ్య నోడల్ అధికారి నామాని సాంబయ్య



, ప్రధానోపాద్యాయులు బాస్కర్ , పీడీలు శ్యాం , రజిత , వినయ్ , సుదీర్, రాజు , శ్రీకాంత్ ,సురేష్ మండల పరిధిలోని ప్రబుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పీఈటీలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

రాయపర్తి :అమృత్ తెలంగాణ: రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో %-% ఆర్డినేటర్లకు దిశా నిర్దేశం చూపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ%ొ% కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్లు పాలకులకు ప్రజలకు మధ్య వారధిగా నిలిచి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల అసత్య ప్రచారాలను తీపి కొట్టాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు మాత్రమే సంక్షేమ పథకాలను అందిస్తుందని ఈ విషయాలను ప్రతిపక్ష నాయకులకు గుర్తించాలని హితబోధ చేశారు. ప్రజా సంక్షేమాన్ని విడిచి స్వలాభం కోసం పనిచేసిన నాయకులకు ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారని రానున్న ఎన్నికల్లో మరోసారి ప్రతిపక్ష నాయకులకు ఓటుతో చురకలు అంటిస్తారని అన్నారు. పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, రాయపర్తి టౌన్ కో-ఆర్డినేటర్ ఉబ్బని నవీన్, మండల కో-ఆర్డినేటర్ గుగులోత్ వెంకన్న, వివిధ గ్రామాల కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# పిట్ట గోడ ఎక్కిన మస్త్ మస్త్ జవానీ



మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. అందానికి అందం ప్రతిభతో యువతరం హృదయాలను గెలుచుకున్న బ్యూటీ అనన్య పాండే. బాలీవుడ్ లో నటవారసురాలిగా ఆరంగేట్రం చేసినా ఒక్కో సినిమాతో నటిగా పరిణతి చెందుతూ ఇప్పుడు సౌత్ లోను ఫాలోవర్స్ ని సంపాదించుకుంది. దేవరకొండ సరసన పాన్ ఇండియన్ మూవీ ఫ్లాపైనా కానీ, అనన్యకు క్రేజ్ తగ్గలేదు. సౌత్ నుంచి ఈ బ్యూటీని మరిన్ని ఆఫర్లు వరించనున్నాయి.. కానీ దానికి కొంత సమయం పట్టొచ్చు. మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. ఏడాది ప్రచారానికి కోటి పైగా అందుకుంటోందని సమాచారం. ఇప్పుడు అలాంటి ఒక బ్రాండ్ ప్రచారంలో భాగంగా పిట్టగోడ ఎక్కి ఫోజులిచ్చింది. టైట్ ట్రాక్ ధరించి పిట్టగోడపై ఈ సన్నజాజి ఇచ్చిన ఫోజ్ ఇప్పుడు ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. అనన్య ఫ్యాన్స్ ఈ ఫోటోగ్రాఫ్ ని వైరల్ గా షేర్ చేస్తున్నారు. అయ్యేదెప్పుడు బాస్! బ్రింజాల్ ట్రాక్ లో అనన్య ఒంపు సొంపులు ఒక రేంజులో ఎలివేట్ అయ్యాయంటే బోయ్స్ కితాబిచ్చేస్తున్నారు. ఇక కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఇటీవలే విడుదలైన కేసరి చాప్టర్ 2లో అనన్య పాండే నటనకు మంచి పేరొచ్చింది. బ్రిటీషర్ల పాలనలో జలియన్ వాలాబాగ్ దురంతం అనంతరం జరిగిన కోర్ట్ రూమ్ సన్నివేశాల్ని ఈ సినిమాలో అద్భుతంగా చూపించారని ప్రశంసలు కురుస్తున్నాయి. కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ ఈ సినిమాని వీక్షించి ఇప్పుడు రివ్యూ ఇవ్వడం ఆసక్తి ని కలిగిస్తోంది. అక్షయ్ కుమార్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషించారు.

# థై స్లిట్ గౌనులో నటి -క్లూజివ్ భంగిమ

మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. కానీ రూహీ మోడలింగ్ లో రాణించినంతగా సినిమాలతో రాణించలేదన్నది వాస్తవం. కింగ్ ఫిషర్ క్యాలెండర్ గర్ల్ గా ఫోటోషూట్లతో పాపులరైన రూహీ, ఆ తర్వాత బాలీవుడ్ లో మాధుర్ భండార్కర్ అటుపై వరస చిత్రాల్లో నటించింది. కానీ ఏవీ ఆశించిన సక్సెస్ ని ఇవ్వలేదు. .అయ్యేదెప్పుడు బాస్! చాలా కాలం తర్వాత టాలీవుడ్ లో మోసగాడు చిత్రంతో అడుగుపెట్టింది. రూహీ ఇప్పటికీ హిందీ, తెలుగు చిత్రాల్లో నటించాలని కలలు కంటోంది. కానీ ఆశించిన అవకాశాలేవీ వరించలేదు. రూహీ వెబ్ సిరీస్ లు, మ్యూజిక్ ఆల్బమ్స్ లోను నటించింది. కానీ ఇటీవల ఈ అవకాశాలు కూడా లేవు. ప్రస్తుతానికి మోడలింగ్ అసైన్ మెంట్స్ తో కాలం నెట్టుకొస్తున్న ఈ బ్యూటీ ఇన్ స్టా అభిమానులకు నిరంతర ట్రీట్ ని కొనసాగిస్తోంది. తాజాగా రూహీ రెడ్ హాలి లుక్ ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. థై స్లిట్ ఫ్రాక్ లో రూహీ



రకరకాల భంగిమల్లో చెలరేగిపోయింది. తాజా ఫోటోషూట్ లో ఎక్స్ క్లూజివ్ థై స్లిట్ ఎలివేషన్ కి చెందిన ఫోటోగ్రాఫ్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. అందాల రూహీ ఈ భంగిమలో చాలా హాలి గా, స్పెషల్ గా ఉందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. రూహీ 2023లో సోషల్ కరెన్సీ అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్ట్ గురించిన ఎలాంటి సమాచారం రాలేదు.

# కథ విన్నప్పుడే ఆ విషయం ఫిక్సయ్యా

అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని, అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ శ్రీనిధి శెట్టి. కెజిఎఫ్1, కెజిఎఫ్2 సినిమాలతో మంచి ఫాలోయింగ్ సంపాదించిన శ్రీనిధి ఇప్పుడు టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో శ్రీనిధి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో శ్రీనిధి మీడియాతో మాట్లాడి పలు విషయాలను షేర్ చేసుకుంది. .అయ్యేదెప్పుడు బాస్! కెజిఎఫ్, కెజిఎఫ్2, ఇప్పుడు హిట్3 మూడూ సినిమాలూ హింసతో కూడుకున్నవేనని, కానీ తాను మాత్రం చాలా సాఫ్ట్ అని, వయొలెన్స్ ను తాను వద్దనుకున్నా, వయొలెన్స్ తనను వద్దనుకోవడం లేదని, అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని,



అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. ఈ సినిమా కథ విన్నప్పుడే యాక్షన్ సినిమా అని అర్థమైందని, అప్పుడే ఈ సినిమాకు ఏ సర్టిఫికేట్ వస్తుందని అర్థమైందని, ఈ విషయంలో నానితో ఏ సర్టిఫికేట్ మూవీ చేయడానికి నీకు 16 ఏళ్లు పట్టింది కానీ నేను నాలుగో సినిమాతోనే ఈ ఫీట్ ను సాధించానని చెప్తుంటానని శ్రీనిధి తెలిపింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com